నమస్తే తెలంగాణ
మెదక్
I | హైదరాబాద్, సోమవారం 6 మే 2024 | MEDAK

అబద్ధాల కాంగ్రెస్‌ను బొందపెట్టాలి

నిలదీస్తేనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తరు

- ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి
- రామాయంపేట రోడ్‌షోలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు
- రోడ్‌షోకు హాజరైన అశేష జనం...



రామాయంపేట రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న హరీశ్‌రావు, పక్కన బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, శేరి సుభాష్‌రెడ్డి, పద్మాదేవేందర్‌రెడ్డి తదితరులు

రామాయంపేట, మే 5: అబద్ధాల కాంగ్రెస్‌ను బొందపెట్టాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరిట దొంగ హామీలు ఇచ్చి ఓట్లేసుకుని గద్దెనెక్కి ఇప్పుడు ఏఒక్క హామీని నెరవేర్చకుండా ఎంపీ ఎన్నికల్లో ఓట్లు అడుగుతున్న సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీయాలన్నారు. ఆదివారం మెదక్ జిల్లా రామాయంపేటలో నిర్వహించిన రోడ్‌షోకు మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డితో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో లేనిపోని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు లోక్‌సభ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. ఆరుగ్యారెంటీలు ఇచ్చి ముఖం చాటేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు. మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులకు రూ.4 వేలు, నిరుద్యోగులకు రూ.4వేల నిరుద్యోగ భృతి ఇస్తానని మోసం చేశాడని ఆరోపించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి ఇప్పటి వరకు చేయలేదని విమర్శించారు. ఏ ఒక్క హామీనైనా నెరవేర్చాడా మీరే చెప్పండి మళ్లీ ఓట్లకు వచ్చి బీఆర్ఎస్‌పై తిట్లు, హామీలు నెరవేరుస్తానని దేవుళ్లపై ఒట్టు పెట్టుకుంటున్నాడని, ఇదా కాంగ్రెస్ నైజం అని విమర్శించారు. బిడ్డా రేవంత్ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ప్రజాక్షేత్రంలోనే బుద్ధి చెబుతామన్నారు. కేసీఆర్ హయాంలో మహిళలకు పింఛన్లు, గర్భిణులకు ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్య సదుపాయం, శిశువులకు కేసీఆర్ కిట్లు ఇచ్చారన్నారు. రైతుబంధు సైతం ఆపకుండా బ్యాంకు ఖాతాల్లో జమచేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. బ్రోకర్ మాటలు మాట్లాడే వ్యక్తులకు ఎంపీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణకు ఏమీ చేయని బీజేపీకి ఎందుకు ఓటియ్యాలని హరీశ్‌రావు ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పల్లె జితేంధర్‌గౌడ్, వైస్ చైర్‌పర్సన్ పుట్టి విజయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, పుట్టి యాదగిరి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నాగరాజు, నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభావతి, సంపత్, స్వామి, శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేటలో నిర్వహించిన రోడ్‌షోకు తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు



తూప్రాన్ రోడ్‌షోలో మాట్లాడుతున్న హరీశ్‌రావు, పక్కన బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తదితరులు

కాంగ్రెస్ అంటేనే బోగస్

- మహిళలను ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్‌కు లేదు
- ఎటుపోయింది తులం బంగారం హామీ
- ఇస్తానన్న రూ. 4వేల పింఛన్ ఏమైంది సీఎం రేవంత్‌రెడ్డి
- పదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రానికి చేసిందేమీ లేదు
- మెదక్ జిల్లా తూప్రాన్ రోడ్‌షోలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

తూప్రాన్, మే 5: ''వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తానన్న హామీ ఏమైందని, కాంగ్రెస్ అంటే బోనస్ కాదు బోగస్'' అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఆదివారం మెదక్ జిల్లా తూప్రాన్ బస్టాండ్ ఎదురుగా తూప్రాన్, మనోహరాబాద్ మండలాల ప్రజలు, కార్యకర్తలతో నిర్వహించిన రోడ్‌షోకు మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. మహిళలకు నెలకు రూ. 2,500, తులం బంగారం ఇస్తానని మోసం చేశారని ఆరోపించారు. కేసీఆర్ కిట్లు బంద్ చేసిన కాంగ్రెస్‌కు రాష్ట్రంలో మహిళలను ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. కౌలు రైతులకు రూ. 15వేలు ఇస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కరోనాలో సైతం కేసీఆర్ రైతుల ఖాతాలో రైతు బంధు డబ్బులు జమచేశారని, ఆడబిడ్డల పెండ్లి అయితే రూ.లక్ష రూపాయలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని, ఈ కాంగ్రెసోళ్లకు ఏంపుట్టిందని దుయ్యబట్టారు. చేతగాని ప్రభుత్వమని, అంతామోసమన్నారు. కేసీఆర్‌ను పట్టుకుని పేగులు మెడలో వేసుకుంటా, అంగిలాగు ఊడపీకుతా అని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని, చావు నోట్లో తలపెట్టి వచ్చిన కేసీఆర్‌ను పట్టుకుని అలా మాట్లాడొచ్చా అని ప్రశ్నించారు. అహంకారంతో గాలిల్లో ఉన్న కాంగ్రెసోళ్లను భూమి మీదికి తేవాలంటే మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. నడిమిట్ల బీజేపోడు మోపయ్యిండని, పొరపాటున బీజేపీకి ఓటేస్తే మన బతుకులు పేనం మీది నుంచి పొయ్యిల పడ్డట్టేనన్నారు. రైతులంటే బీజేపీకి గిట్టదని, అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు సేవ చేస్తారన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీ రూ.350 ఉన్న సిలిండర్‌ను రూ. వెయ్యి రూపాయలు, రూ. 60 ఉన్న పెట్రోల్‌ను రూ. 100, ధర పెంచి గరీబోళ్ల ఉసురు పోసుకున్న బీజేపీకి ఓటేద్దామా అన్ని ప్రశ్నించారు. ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి మాటలు సంక్రాంతికి ముందు వచ్చే పిట్టల దొర మాటలని, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు గోవిందా అని అన్నారు. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని, గజ్వేల్ నియోజకవర్గ ప్రజల ఆత్మగౌరవాన్ని, తూప్రాన్ ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో యాభై వేల మెజార్టీతో కేసీఆర్‌ను గెలిపించుకున్నామని, మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, రాష్ట్ర నాయకుడు ర్యాకల శేఖర్‌గౌడ్, తూప్రాన్ జడ్పీటీసీ రాణి సత్యనారాయణ గౌడ్, తూప్రాన్ మండలాధ్యక్షుడు బాబుల్ రెడ్డి, మనోహరాబాద్ మండలాధ్యక్షుడు పురం మహేశ్, ఎంపీపీ పురం నవనీతారవి, తూప్రాన్ పట్టణాధ్యక్షుడు సతీశ్‌చారి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్‌గౌడ్, సీనియర్ నాయకులు రాజేశ్వర్‌శర్మ, చంద్రారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, అంజాగౌడ్, కుమ్మరి రమేశ్, సిందె చంద్రం పాల్గొన్నారు.

రూ. 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేస్తా: వెంకట్రామిరెడ్డి

రూ.100 కోట్లతో పీవీఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తానని మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అన్నారు. ట్రస్టు ద్వారా ప్రతి నియోజకవర్గంలో కోచింగ్ సెంటర్ పెట్టి నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించి హైదరాబాద్‌లో ఉద్యోగాలు కల్పిస్తానన్నారు. ఒక్క రూపాయికే ఫంక్షన్ హాల్ అద్దెకు ఇస్తానన్నారు. నియోజకవర్గం మొత్తంలో ప్రతి ఒక్కరికీ రూ. 10 లక్షల ప్రమాద బీమా చేయిస్తానన్నారు.



తూప్రాన్ పట్టణంలో నిర్వహించిన రోడ్‌షోకు భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు

మిరుదొడ్డి రోడ్‌షోలో మాట్లాడుతున్న హరీశ్‌రావు, పక్కన బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, కత్తి కార్తీక, రోడ్‌షోకు తరలివచ్చిన అశేష జనం

కాంగ్రెస్ పాలనలో అన్నీ కష్టాలే

- ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి
- సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి రోడ్ షోలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

మిరుదొడ్డి, మే 5 : అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానని ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన సీఎం రేవంతరెడ్డి పథకాలు అమలు చేయకుండా నట్టేట ముంచాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఆదివారం రాత్రి సిద్దిపేట జిల్లా మిరుదొడ్డిలో బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా రోడ్‌షోకు ఆయన హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువుల ఆస్తులు, బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తీసేస్తారని ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ బీడీ కార్మికుల పొట్టగొట్టాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి గెలువగానే రూ.2 వేల పింఛన్ నుంచి రూ.4 వేల ఇస్తానని చెప్పి నేడు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు లేదు, రైతు బంధు లేదు, కంది పప్పు ధరలు పెరిగాయన్నారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారానే నేడు కూడవెల్లి వాగులోకి గోదావరి జలాలు వచ్చాయన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసి గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన రఘునందన్‌రావు ఏమి చేసిండో ప్రజలు గుర్తించాలన్నారు. మెదక్ ఎంపీగా వెంకట్రామిరెడ్డిని గెలిపిస్తే దుబ్బాకను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటాడన్నారు. బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ . పేద పిల్లల కోసం ట్రస్టు ఏర్పాటు చేస్తానన్నారు. దుబ్బాకను సిద్దిపేట, గజ్వేల్ తరహాలో అభివృద్ధి చేస్తామన్నారు. పేద విద్యార్థులకు దుబ్బాకలో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి జాబ్‌మేళా ద్వారా ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో కల్యాణ మండపాలు నిర్మించి పేద ప్రజల పెండ్లికి అద్దెకు ఇస్తామన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి పి.వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలించాలన్నారు. దుబ్బాకలో చెల్లని రఘునందన్‌రావు ఢిల్లీలో ఎలా చెల్లుతాడన్నారు. మాయమాటలు చెప్పే రఘునందన్‌రావు మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మనోహర్‌రావు, కత్తికార్తీక, సోలిపేట సతీశ్‌రెడ్డి, మిరుదొడ్డి జడ్పీటీసీ సూకురి లక్ష్మీలింగం, వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, ఎంపీటీసీలు సుతారి నర్సింహులు, ధర్మారం లక్ష్మీమల్లయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు బాపు రెడ్డి, సత్యనారాయణ, కమలాకర్‌రెడ్డి, తుమ్మల బాల్‌రాజు, మల్లేశం, రాజహేందర్‌రెడ్డి, బైరయ్య, స్వామి, గొల్ల రాములు, కుమార్, పరశురాములు పాల్గొన్నారు.

కుదిస్తే నష్టమే!

- జిల్లాలు రద్దు చేస్తే... అగ్గి రాజుకుంటుంది
- ప్రతి 50 కి.మీ విస్తీర్ణంలో జిల్లాలు ఏర్పాటయ్యాయి
- ఒక జిల్లా..మరో జిల్లా అభివృద్ధిలో పోటీ పడ్డాయి
- గ్రామాలు, పట్టణాలు గణనీయ అభివృద్ధిని సాధించాయి
- సమీకృత కలెక్టరేట్, పోలీస్ కమిషనరేట్ భవనాలను ఏం చేస్తారు?
- నూతన జిల్లాల ఏర్పాటుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్న వారంతా రోడ్డున పడ్డట్టే..
- రేవంత్ సర్కార్ నిర్ణయాన్ని ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్న ప్రజలు

సిద్దిపేట, మే 5(నమస్తే తెలంగాణ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, పరిపాలన సౌలభ్యం కోసం కేసీఆర్ నూతన జిల్లాలు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న జిల్లాలను రద్దు చేయడానికి కుట్రలు చేస్తున్నది. ఉమ్మడి మెదక్ జిల్లాను సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి మూడు జిల్లాలుగా విభజించి కేసీఆర్ పరిపాలనను ప్రజల వద్దకు తీసుకువచ్చారు. దీంతో ప్రజలకు ఎంతో మేలు జరిగింది. దూరభారం తగ్గింది. కేసీఆర్ ఆనవాళ్లు తుడిపి వేస్తానన్న రేవంత్ సర్కార్ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచి పనులను ఒక్కొక్కటిగా చెరిపివేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే సీఎం రేవంత్‌రెడ్డి సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాలను రద్దు చేయడానికి కుట్రలు పన్నుతున్నారు. ఇటీవల ఆయన మాటల్లోనే ఈ విషయం స్పష్టంగా బయటపడింది. జిల్లాల రద్దు, పునర్వ్యవస్థీకరణపై కార్యాచరణ మొదలు పెట్టినట్లు సమాచారం. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా జిల్లాలు చేయడానికి కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. ఒకవేళ అదే జరిగితే రెండు జిల్లాలు రద్దయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. జిల్లాల రద్దుకు రేవంత్ సర్కార్ పూనుకుంటే అందుకు వ్యతిరేకంగా ఉద్యమాలకు ప్రజలు సిద్ధమవుతున్నారు. అప్పటి ప్రభుత్వంలో కేసీఆర్ ప్రతి 50 కి.మీటర్ల విస్తీర్ణంలో నూతన జిల్లాలు ఏర్పాటు చేసి ప్రజల ముందుకు పాలన తెచ్చారు. నూతన జిల్లా కేంద్రాల్లో సమీకృత కలెక్టరేట్ భవనాలు నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చారు. పోలీస్ కమిషనరేట్ భవనాల నిర్మాణాలు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చింది. ప్రభుత్వం మెడికల్ కళాశాలు ఏర్పాటు చేసింది. చిన్న జిల్లాలను అందించేందుకు చిన్న జిల్లాలతోనే సాధ్యమైంది. అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, ప్రజలకు చేరువైన విధానం ద్వారా తెలుస్తుంది. ఒకప్పుడు మారుమూల పల్లె, మండల కేంద్రానికి జిల్లా కేంద్రం నుంచి అధికార యంత్రాంగం వెళ్లేది కాదు. జిల్లాలు ఏర్పాటయ్యాక జిల్లా కేంద్రం నుంచి 45 నిమిషాల్లో మారుమూల పల్లెకు వెళ్లి వస్తున్నారు. ఏ చిన్న సమస్య ఉన్నా ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. జిల్లా కేంద్రం దూరభారం తగ్గడంతో ప్రజలు జిల్లా కేంద్రానికి చేరుకొని తమ సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కరించుకుంటున్నారు.



రేవంత్ సర్కార్ జిల్లాలను రద్దు చేస్తే ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. జిల్లాలో అభివృద్ధి కుంటుపడుతుంది. ఇప్పటికే జిల్లా కేంద్రాల్లో నూతన సమీకృత కలెక్టరేట్లు నిర్మించి అన్ని వసతులతో పాలన కొనసాగుతుంది. అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్మించిన నూతన సమీకృత కలెక్టరేట్ భవనాలు, పోలీస్ కమిషనరేట్ భవనాలు ఏం చేస్తారనే ప్రశ్న ప్రజల్లో చర్చ జరుగుతున్నది. జిల్లాల రద్దు వల్ల ఇందులో పనిచేసే ఎంతోమంది ఉద్యోగాలు పోతాయి.

జిల్లాల రద్దుతో అభివృద్ధి కుంటుపడుతుంది

జిల్లా స్థాయి అధికారుల పోస్టులు సైతం పోనున్నాయి. ఇన్ని రోజులు హెచ్‌వోడీలుగా పని చేసిన వారంతా మళ్లీ కింది స్థాయి ఉద్యోగులుగా పనిచేయాల్సి వస్తుంది. కొత్త జిల్లా ఏర్పాటు కావడంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు దొరికాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో నిరుద్యోగులకు ఉపాధి లభించింది. ఇప్పుడు జిల్లాలు రద్దు చేస్తే వీరంతా రోడ్డున పడాల్సి వస్తుంది. ఇలా ఎన్నో సమస్యలు మళ్లీ పుట్టుకొస్తాయి. నూతన మండలాలు, నూతన రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు కావడంతో పట్టణాలు, మండల కేంద్రాలు బాగా అభివృద్ధి చెందాయి. వివిధ వర్గాల వారికి ఉపాధి అవకాశాలు మెరుగు పడ్డాయి. సక్రమంగా అధికారుల పర్యవేక్షణ ఉండడంతో పాలన బాగా జరిగింది. గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెంది తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచింది. గణనీయ అభివృద్ధిని చేసి చూపించారు. రిజర్వాయర్ల నిర్మాణం చేసుకున్నాం. మండల కేంద్రాలకు చక్కటి రహదారుల నిర్మాణాలు జరిగాయి. చిన్న జిల్లాలు ఒక జిల్లాతో మరో జిల్లా పోటీపడి అభివృద్ధి సాధించాయి. ప్రస్తుత రేవంత్ ప్రభుత్వం జిల్లాలను రద్దు చేస్తే మళ్లీ సమైక్య పాలన గుర్తుకు వచ్చే అవకాశం లేకపోలేదు. అభివృద్ధి కుంటుపడుతుందని మేధావులు చెబుతున్నారు.

నూతన జిల్లాలతో ప్రజల వద్దకే పాలన

ఉమ్మడి మెదక్ జిల్లాను సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాలుగా ఏర్పాటయ్యాయి. 2016 అక్టోబర్ 11న సిద్దిపేట జిల్లాను అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, హరీశ్‌రావుతో కలిసి ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకు జిల్లాలో అభివృద్ధి పరుగులు పెట్టింది. రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాలుగా రూపుదిద్దుకున్నాయి. సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాలు ఆ జిల్లా కేంద్రాలకు ఎటు చూసినా 40 నుంచి 50 కి.మీ దూరంలోపల జిల్లా విస్తరించి ఉంది. దీంతో ప్రజలకు సౌకర్యవంతంగా ఉండడంతో పాలన సులభమైంది. ప్రజల వద్దకే అధికారులు, ప్రజాప్రతినిధులు తరుచూ వెళ్లిరావడంతో పాలన ప్రజల వద్దకే చేరింది. ప్రజలకు మెరుగైన పాలన

ప్రజల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తది

పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన సిద్దిపేట జిల్లాను రద్దు చేయాలనుకోవడం దుర్మార్గమైన చర్య. జిల్లాను రద్దు చేసి జనాన్ని ఇబ్బంది పెట్టొద్దు. జిల్లా కేంద్రం దగ్గరగా ఉండడం వల్ల ప్రభుత్వ పనులు త్వరగా పూర్తవుతున్నాయి. సిద్దిపేట జిల్లా వల్ల ఇక్కడి ప్రజలకు ఎంతమేలు జరిగింది. అలాంటప్పుడు జిల్లాను రద్దు చేయాల్సిన అవసరం ఏముంది. ఇలాంటి నిర్ణయాలను వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి. రాజకీయాల కోసం ఇటువంటి చిల్లరమల్లర ప్రయత్నాలు చేస్తే ప్రజల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుంది.

– బావండ్లపల్లి కృష్ణ, ధూళిమిట్ట, సిద్దిపేట జిల్లా

జిల్లాల రద్దును విరమించుకోవాలి

జిల్లాలను రద్దు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడాన్ని విరమించుకోవాలి. గత ప్రభుత్వం పాలనా సౌలభం కోసం జిల్లాలను ఏర్పాటు చేసింది. కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే చాలా బాగుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 33 జిల్లాలను తగ్గిస్తామనడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజల్లో ఆందోళన మొదలైంది. ఇప్పుడు ఉన్న సిద్దిపేట జిల్లాతో ప్రజలకు దూరభారం తగ్గడంతో పాటు జిల్లా కేంద్రంలోని అధికారులను కలిసే అవకాశం ఏర్పడింది. అత్యవసర పరిస్థితిలో జిల్లా అధికారులు జిల్లా అంతటా తిరిగేందుకు వీలుంది. అలాంటి మంచి అవకాశాలు ఉన్న చిన్న జిల్లాలను రద్దు చేస్తామనడాన్ని విరమించుకోవాలి. జిల్లాలను రద్దు చేస్తే మరోసారి ఉద్యమించేందుకు అన్ని వర్గాల ఉద్యోగ, ఉపాధ్యాయులు, అధికారులు, కార్మికులు సిద్ధంగా ఉన్నారు. – గడీల సందీప్, గజ్వేల్, సిద్దిపేట జిల్లా